


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 30 నవంబరు 2024


## వార్షిక తనిఖీల్లో భాగంగా పలు పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ అనురాధ





- పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాల పరిశీలన
- సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ ఏరియా - పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్ ను పరిశీలించి రికార్డ్ రూమ్ను పరిశీలన
- ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి
- సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలి
- ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా

మిగతా 8లో

## నూతన సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం మరియు బీసీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని కరముంగి గ్రామంలో శుక్రవారం నూతన సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం మరియు బీసీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొని అనంతరం గ్రామంలోని నూతనంగా ఏర్పాటుచేసిన నర్సరీనీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి గ్రామాలలోని రోడ్లను అద్వానంగా తయారుచేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచిన్న గుంతలను కూడా పూడిక చేయలేరు కావున మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలకు రోడ్లను మరియు గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను అందించే గొప్ప కార్యక్రమం మా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారర ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ సర్పంచ్ లు అనిత గుండె రావు పాటిల్ ,
విఠల్ రావు పాటిల్, అనిల్ పాటిల్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ మరియు మండల అధికారులు ప్రజా ప్రతినిధులు కరముంగి గ్రామ ప్రజలకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : మంత్రి పొన్నం ప్రభాకర్



మిగతా 5లో

## దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ముఖ్యం :ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి



- మెదక్ వెస్లీ కళాశాల ఘనంగా ప్రారంభమైన ఇన్స్పైర్
- పెద్ద సంఖ్యలో వచ్చిన ఎగ్జిబిట్లు

మిగతా 4లో

## ప్రత్యేక అధికారులు ప్రతివారం వసతి గృహాలు .సంక్షేమ గురుకుల పాఠశాలలు. కేజీబీవీ లు తనిఖీలు చేయాలి -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




- మండలాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ పాఠశాలల ఆర్ సి ఓ ల తో కలెక్టర్ సమీక్ష.
- వసతి గృహాలు గురుకులాలలో అవసరమైన మరమ్మత్తుల కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలి.

మిగతా 5లో

# దీక్ష దివస్ కార్యక్రమం



ప్రజాప్రతినిధులు,బి.అర్.ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా అందరిని ఏకం చేస్తూ కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు నవంబర్ 29, 2009 తేదిని గుర్తు చేసుకుంటూ సంగారెడ్డి జిల్లా బి.అర్.ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన "దీక్ష ధివస్" కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేల తో కలిసి పాల్గొన్న బి.అర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి .వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో..' అనే నినాదంతో తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు.నాడు కేసీఆర్ తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా దీక్షా దివస్ పేరుతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడంతోనే నాటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని జ్ఞప్తికి తెచ్చారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని చేపట్టి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని వివరించారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదని స్పష్టం చేశారు. తెలంగాణ జాతిపితగా నిలిచిన కేసీఆర్ను ఇప్పటి సీఎం రేవంత్రెడ్డి చులకన చేసి మాట్లాడడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా బి.అర్.ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు,బి.అర్.ఎస్ ప్రజాప్రతినిధులు,బి.అర్.ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో బాధితులకు పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అందోల్ నియోజకవర్గం కన్ సాన్ పల్లి జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు మూలమలుపు వద్దా కల్వర్టు ను ఢీకొనడంతో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి బాధితులకు జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బాధితులకు అవసరమైన చికిత్స చేస్తున్న సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మెరుగైన వైద్య నిమిత్తం కొందరికి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి ముగ్గురిని రిఫర్ చేసిన డాక్టర్స్ వారికి తగిన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్స్ ను కోరడం జరిగింది అలాగే అస్పటల్ లో అడ్మిన్ అయినా బాధితులకు మెరుగైన సహాయం చేయాల్సిందిగా కోరడం జరిగింది వారి వెంట మాజీ ఎంపీటీసీ పందరి రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బి.రాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమంలో కేసీఅర్ ఉద్యమానికి తెరాధింపి సారథ్యం వహిస్తేనే ఆ నాడు దీక్ష దివస్ కార్యక్రమం ఒక్కటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు ప్రాణాలకు తెగించి నేను చర్చుడో తెలంగాణ వచ్చుడో అని పిలుపునిచ్చి దీక్ష చేపట్టిన రోజు దాని ఫలితం గానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది అని ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గుర్తుచేశారు. కెసిఆర్ గారు 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణను సాధించి దానిని 10 సంవత్సరాలు బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని నంబర్ వన్ రాష్ట్రం చేశారు అని తెలిపారు ఆనాడు మా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో అప్పటి ఎమ్మెల్యేలు ఎంపీలను తెలంగాణ కోసం ప్రజలు ఉడికించారని గుర్తు చేశారు అదే ఉద్యమస్ఫూర్తితో ఈరోజు వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే ఈరోజు కూడా ఎంపీ ఎమ్మెల్యేలను ప్రజలు గ్రామాలలో నుండి ఉరికించి కోడతారని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు, జిల్లా ఇన్చార్జ్ దేవి ప్రసాద్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాణిక్య ముదిరాజు ఆదర్శ్ రెడ్డి వెంకటేశం గౌడ్ బీర్ల ఐలయ్య స్థానిక నారాయణఖేడ్ నియోజకవర్గ తాజా మాజీ జెడ్పిటిసిలు తాజా మాజీ ఎంపీపీలు మండల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తాజా మాజీ సర్పంచులు తాజా మాజీ ఎంపీటీసీలు పిఎసిఎస్ చైర్మన్లు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు తాజా మాజీ ఉపసర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు టిఆర్ఎస్వి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కొమురవెల్లి మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ అత్యవసర మండల కమిటీ చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం పత్రికా సమావేశంలో కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్ జేఏసీ పేరిట రేపు తలపెట్టబోయే సంకల్ప దీక్ష దేనికోసమో నాలుగు మండలాల ప్రజలకు మొదట చెప్పి దీక్ష ప్రారంభించాలని తెలిపారు.

సంకల్ప దీక్ష పేరిట డివిజన్ ముసుగులో కొమురవెల్లి చేర్యాల మద్దూరు, దూల్మిట్ట మండలాలను అధికార మదంతో బలవంతంగా జనగామ జిల్లాలో కలిపితే ఈ నాలుగు మండలాల ప్రజలు చూస్తూ ఊరుకోరని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో పర్యటించకుండా బిజెపి కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటామని తెలియజేశారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న కొమురవెల్లి చేర్యాల మద్దూరు దూల్మిట్ట మండలాలను అలాగే కలిపి ఉంచి రెవెన్యూ డివిజన్ ఇస్తే అధికార పార్టీకి మేలని లేకుంటే నాలుగు మండలాల పరిధిలో కాంగ్రెస్ పార్టీని వచ్చే స్థానిక ఎన్నికలలో బిజెపి చేతిలో మట్టి కనిపిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట గీత సెల్ జిల్లా కన్వీనర్ ఘనబోయిన శ్రీనివాస్ కొమురవెల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎక్కాల దేవి మధు పుట్ట కనకయ్య యువమోర్చా మండల అధ్యక్షుడు సానాది కరుణాకర్ మండల ఉపాధ్యక్షులు బ్రాహ్మణులపల్లి బాబు జనగామ తిరుపతి గౌడ్ ఈగ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి

### విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాల్లో విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యా కమిషన్ సభ్యులు జోత్స్నారెడ్డి పాఠశాల సిబ్బందికి సూచించారు. కమిషన్ సభ్యులు శుక్రవారం మండలంలోని కొండపాక మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . విద్యాసంస్థల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎడ్యుకేషన్ కమిటీ జీనత్ డిఇఓ ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి సీఎంఆర్ ఎఫ్ చెక్కు అందజేత



కొండపాక మేజర్ న్యూస్ : విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన కోడల మల్లేశం యాదవ్ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ 24 వేల రూపాయలు చెక్కు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోడెల మల్లేశం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నరసయ్య అనారోగ్యానికి గురి కావడంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో పేదలు కూడా కార్పొరేటర్ వైద్యం చేయించుకునేలా పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు ఈ పథకం ద్వారా అనారోగ్యానికి గురైన ఎందరో పేదలు ఆరోగ్యవంతులుగా జీవిస్తున్నారని అన్నారు పేదలకు ఈ పథకం ఎంతో దోహద పడుతుందని ఆనంద్ ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు రాములు శేఖర్ ప్రవీణ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు అందరు కలిసి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారిని కలిసి ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహమును సదాశివపేట పట్టణంలోని శివశక్తి లాడ్జ్ పక్కన, దుర్గమ్మ మందిరం కు వెళ్లే కందకం రోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేయుటకు స్థలమును కేటాయించుట గురించి విన్నవించుకోగా నిర్మల జగ్గారెడ్డి సానుకూలంగా స్పందించి త్వరగా విగ్రహ ఏర్పాటు జరిగేటట్లు చూస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం తరుపున నిర్మల జగ్గారెడ్డి కి ధన్యవాదములు తెలియజేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి నక్క ప్రభాకర్, బిట్ల ప్రేమ్ కుమార్, గున్నాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖం చాటేస్తున్న ముఖ్యమంత్రి

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖం చాటేస్తున్నారంటూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల కమిటీ అధ్యక్షుడు మహేష్ శుక్రవారం రోజున మండల కేంద్రంలోనీ మండల వనరుల కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15-20 సంవత్సరాలనుండి చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను పోషిస్తూ ప్రభుత్వానికి అన్ని విధాల సేవలు అందిస్తున్నామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది ఉద్యోగులం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందనే 30 రోజులుగా వరంగల్ లో వివిధ రూపాలలో నిరసనలు తెలియజేస్తూ చేపట్టిన నిరసన శిబిరానికి ముఖ్యమంత్రి వచ్చి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యను టీ తాగినంత సమయంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచినా ఆయనకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు గుర్తుకు రావడం లేదంటూ మండి పడ్డారు.ఇప్పటికైనా



ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, మతిన్,విష్ణు,కృష్ణ,మధు,రాజ్య లక్ష్మి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష-దివస్ కార్యక్రమానికి భారీగా తరలిన వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రం నుండి సిద్దిపేట లో జరిగే దీక్ష దివస్ కార్యక్రమానికి శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. అంతకుముందు మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం నవంబర్ 9న దీక్ష మొదలుపెట్టి కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదాన్ని నిజం చేసిన నేత కేసిఆర్ అని కొనియాడారు. ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలో చేపట్టిన కేసీఆర్ దీక్ష దివస్ కార్యక్రమానికి మండల కేంద్రం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగ భాస్కర్ రెడ్డి, గుజ్జుక సమ్మయ్య, బోయిని మనోహర్, బాల్ రెడ్డి, బొల్లు చంద్రమౌళి, దామెర మల్లేశం, షకీల్ అహ్మద్, రాచకొండ సాయిలు, బూరుగు నరసింహులు, కాసర్ల కనకరాజు, బొప్ప నాగయ్య, బాలస్వామి, గణేష్, మేక గోపాల్, మౌలానా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన ఎంపీడీవో రామ్మోహన్

మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని నర్సాయపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను ఎంపీడీవో రామ్మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలలో మౌలిక వసతులను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పట్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధ్యాపక బృందానికి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని కొత్త నర్సరీని పరిశీలించి నర్సరీలోని బ్యాగ్ లలో ఫిల్లింగ్ పూర్తి చేసి సీడ్ వేయాలని అందులో కరివేపాకు మునగ మొక్కలు కచ్చితంగా పెంచాలని తమ సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ప్రారంభమైన కార్తీకోత్సవం

**- ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్**

**- కుంకుమార్చనకు తరలివచ్చిన మహిళా భక్తులు**

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : లోకకళ్యాణార్థం మూడు రోజులు పాటు నిర్వహించ తలపెట్టిన కార్తిక మహోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో గల కమ్యూనిటీ హాల్లో తలపెట్టిన కార్తీక మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభించారు. శుక్రవారం ఉదయం 8:00 కు గోపూజ, గణపతి పూజ, కలశ స్థాపన కార్యక్రమాల అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. మరోవైపు యాగశాలలో లక్ష్మీ గణపతి హెూమాన్ని శాస్త్రవేత్తంగా నిర్వహించారు. ప్రారంభ వేడుకలకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. లిదైవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం: ఎమ్మెల్యేలి లోకకళ్యాణార్థం దైవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రారంభమైన కార్తీకోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ కార్తీకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనంద దాయకమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని



ఆశీర్వదించి, సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. కన్నుల పండుగగా శోభాయాత్ర కార్తీక మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. ఎల్ఐజి బస్టాండ్ దగ్గర నుండి ప్రారంభమైన శుభ యాత్ర కాలనీలోని కమ్యూనిటీ హాల్ వరకు సాగింది. శుభ యాత్రను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. కాలనీలోని పురవీధుల గుండా కొనసాగిన ఈ యాత్రలో కాల్ మీ సొసైటీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు, కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దీక్షా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న దీక్ష దివాస్ కార్యక్రమానికి శుక్రవారం హాజరై ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు జోగిపేట్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దొరల పాలన నుంచి విముక్తి కలిగింది

**-దీక్షా దివాస్ పేరుతో బిఆర్ఎస్ దొంగ దీక్షలు**

**-మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**



చిన్నకోడూరు,మేజర్ న్యూస్ : నీళ్లు నిధులు నియామకాలు అనే ఉద్దేశ్యంతో ఏర్పాటైనా తెలంగాణ రాష్ట్రాన్ని తన స్వార్థ రాజకీయాల కోసం దోచుకున్న దొరల పాలనకు ప్రజలు విముక్తి పలికారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు దీక్షా దివస్ పేరుతో దొంగ దీక్షలు చేయడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో దొర అహంకారం, నయ నిజాం లాగా ప్రవర్తిస్తూ ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఉద్యమాల నుండి పుట్టిన పార్టీ అని గొప్పలు చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు అధికారం మా చేతుల్లోనే..మాకు నచ్చింది చేస్తాం అనే ధోరణిలో ధర్నా చౌక్ ఎత్తి వేసి కనీసం నిరసన తెలియజేయకుండా చేసి నేడు దీక్షా దివాస్ పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్ చేసిన దొంగ దీక్షల వల్లనో.. దొర కుటుంబం ప్రాణ త్యాగాలు చేస్తేనో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు జరగలేదని, దొరలు రెచ్చ గొట్టగా ఎందరో విద్యార్థుల బలిధానాల వల్ల రాష్ట్రం ఏర్పడిందన్నారు.నాటి కాంగ్రెస్ మంత్రులు పదవులు సైతం త్యాగం చేసి, తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్ని సోనియా గాంధీకి వివరించగా 4 కోట్ల జనాభా, 60 ఏండ్ల తెలంగాణ రాష్ట్ర కళ సహకారమయ్యేలా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సందబోయిన పర్శరాం, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, సురేందర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్లు పోయినది

పటాన్చెరువు బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో డాక్యుమెంట్లు పోయినవి. సేల్ డిడ్ నెంబర్ 1121/2009,రిజిస్ట్రేషన్ డేట్ 05/02/2009, ఈ డాక్యుమెంట్లు ఒరిజినల్స్ ఎవరికైనా దొరికినట్లయితే ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

పి.శ్రీనివాసరావు, ప్లాట్ నెంబర్ 502, హౌస్ నెంబర్ 1753,ఎం సి డి హైట్స్, నైన్త్ పేస్, వెంకటరమణ కాలనీ, కెపిహెచ్ బి, హైదరాబాద్-500085

ఫోన్ నెంబర్ : 9032924689

# దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ముఖ్యం :ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి

## - మెదక్ వెస్లీ కళాశాల ఘనంగా ప్రారంభమైన ఇన్స్పైర్ - పెద్ద సంఖ్యలో వచ్చిన ఎగ్జిబిట్లు







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందాలంటే విద్యార్థులకు చిన్నప్పటినుండే ఇన్స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన ల అవసరం ఎంతగానో ఉందని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి వెల్లడించారు. మెదక్ పట్టణంలోని వెస్లీ కళాశాల ఆవరణలో శుక్రవారం మెదక్ జిల్లా స్థాయి ఇన్స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది, రెండు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై



మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభ ను బయటకు తీయడానికి ఈ ఇన్స్పైర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా సైన్స్ మానవ మనవడ అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించాలె తప్ప ప్రపంచ వినాశనానికి ఉపయోగించవద్దని ఆయన సూచించారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి ఎంతగానో చెందుతున్న నేటి కాలంలో విద్యార్థులు టీవీలు సెల్ఫోన్లకు దూరంగా ఉండడం ఎంతగానో మంచిదన్నారు. వాటి ద్వారా కేవలం మంచిని మాత్రమే గ్రహించాలని, చెడుకు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ నగరంలో కాలుష్యం ఎంతగానో పెరిగిపోయిందని, ఇటీవల హైదరాబాద్ లో సైతం కాలుష్యం పెరుగుతుందని వాటి నివారణకు శాస్త్రవేత్తలు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. శాస్త్ర సాంకేతిక పురోభివృద్ధి పేదలకు అందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ మాట్లాడుతూ సైన్స్ అనేది అపారమైనదని పేర్కొన్నారు. న్యూటన్ అనే శాస్త్రవేత్త విజ్ఞాన శాస్త్రం అనేది మహా సముద్రం అని పేర్కొన్నారని దాన్ని జీవిత కాలంలో చేరుకోలేకపోయానని అన్నాడని డీఈఓ వెల్లడించారు. ప్రతి ఏటా నిర్వహించే ఇన్స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ కరోనా మూలంగా గత మూడు సంవత్సరాలుగా ఆన్లైన్లో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ఏటా భౌతికంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించడానికి వివిధ సంఘాలతో పాటు చాలామంది ఉపాధ్యాయులు మూడు రోజులుగా విధులు నిర్వహిస్తున్నారని ,ఈ సందర్భంగా వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు, అయితే సైన్స్ ఫెయిర్ నిర్మాణంలో








చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని వాటిని భూతద్దంలో చూడొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో జిజ్ఞాస పెంపొందించడానికి ఇన్స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల నైపుణ్యం బయటకు తీసే సత్తా కేవలం ఉపాధ్యాయులకే ఉంటుందని ఆమె అన్నారు. ముఖ్యంగా బాల బాలికలు చిన్న గా ఉన్నప్పుడు తల్లిదండ్రులు ఏదైనా వస్తువు ఇస్తే అందులో ఏముంది ఏమిటి ఎలా అని తెలుసుకోవాలని తహతలాడతారని పేర్కొన్నారు. ఏదైనా వస్తువు ఇచ్చినప్పుడు దాన్ని విరగగొడుతుంటారని అంటే అందులో ఏముందని తెలుసుకోవడమే వారి ఉద్దేశం అన్నారు. అలాంటి వారిలో ఎక్కువమంది శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని ఆమె తెలిపారు.



392 ఎగ్జిబిట్లుం మెదక్ వెస్లీ కళాశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ఫేర్ కు 392 ఎగ్జిబిట్లు వచ్చాయి. రవాణా మరియు కమ్యూనికేషన్ కు సంబంధించి 70, విపత్తు నిర్వహణకు 43, వనరుల నిర్వహణ 58, సహజ వ్యవసాయం 42, వ్యర్థాల నిర్వహణ 45, ఆహార ఆరోగ్య పరిశుభ్రత 53 గణిత నమూనాల గణనా ఆలోచన 48 చొప్పున వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మెదక్ మండల విద్యాధికారి నీలకంఠం ,టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అడ్వకేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేస్తా మాజీ డిఎస్పీ మదనం గంగాధర్



సిద్దిపేట:మేజర్ న్యూస్: ఉమ్మడి మెదక్,అదిలాబాద్, నిజామాబాద్,కరీంనగర్ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ డిఎస్పీ మదనం గంగాధర్ శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని బార్ అసోసియేషన్ సభ్యులను కలిశారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మంతూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మదనం గంగాధర్ మాట్లాడుతూ టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్లుగా, న్యాయవాదుల ఎమ్మెల్సీ నియోజకవర్గం కూడా ఉండాలని అన్నారు. యాభై సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఎమ్మెల్సీ నియోజకవర్గ నిర్మాణం ప్రస్తుత అంశాలను దృష్టిలో పెట్టుకొని సవరించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. దేశ నిర్మాణం కోసం అంబేద్కర్ ని అడ్వకేట్ గా క్యాబినెట్లోకి తీసుకొని అంబేద్కర్ సేవలను న్యాయవాది రూపంలో కూడా దేశం పొందిందని గుర్తు చేశారు. చట్ట సభలలో న్యాయవాదుల పాత్ర కీలకమైనదని కావున ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించినట్లయితే న్యాయవాదుల కోసం ఒక ఎమ్మెల్సీ నియోజకవర్గం ఏర్పాటయ్యే విధంగా తాను పాటుపడతానని వాగ్దానం చేశారు. సమాజంలో విద్యావంతులు వెనుకంజలో ఉన్నారని విద్యావంతులు చైతన్యంతో ఓటు వేయాలన్నారు. విద్యావంతులు ఎందరో ఉండి కూడా సమాజంలోని సమస్యలపై పోరాడటం లేదన్నారు. అందుకే ప్రశ్నించే గొంతుకగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా నిలబడుతున్నానని తెలియజేశారు. కావున వారందరూ కూడా తన అభ్యర్థనని పరిశీలించి మొదటి ప్రాధాన్యతా ఓటు తనకు వేసి పట్టబద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సాయిబాబా, లక్ష్మీనారాయణ,తుంగ కనకయ్య,ఆత్మా రాములు,ప్రముఖ సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పర్వతం రాములు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి పదవి విరమణ మహోత్సవం



కోహెడ మేజర్ న్యూస్ మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నిమ్మకంటి వెంకటేశ్వర్లు పదవి విరమణ చేయడం చేశారు, గత 22 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, గత ఆరు సంవత్సరాల నుండి శ్రీరాములపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. పదవి విరమణ పొందిన సన్మాన గ్రహీత నిమ్మకంటి వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నాకు ఎంతగానో సంతృప్తినిచ్చింది, నాకు సహాయ సహకారాలు అందించిన తోటి ఉపాధ్యాయుని,

ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు, మండల ఎంఆర్ సి కార్యాలయ సిబ్బందికి, సిఆర్పి లకు,గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటి ఉపాధ్యాయులు తమతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య మాట్లాడుతూ నిమ్మకంటి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో పనిచేస్తూ, విద్యార్థుల పట్ల స్నేహభావంగా ఉంటూ, విద్యార్థులను ఎంతోమందిని ఉద్యోగస్తులుగా, ప్రయోజకులుగా తయారు చేశారు, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బాలు మహేంద్ర,స్కూల్ చైర్మన్ విమల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : మంత్రి పొన్నం ప్రభాకర్



కొండపాక మేజర్ న్యూస్.: మండల కేంద్రంలోని రుద్రేశ్వర ఆలయా అభివృద్ధికి ప్రభుత్వం తరపున ఆ భగవంతుని కృప వల్ల తన వంతు కృషి చేస్తారని బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు శుక్రవారం అనంతుల శాసమోహన్ కూతురు అనుపమ అల్లుడు అశోక్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాన్యాస పూర్వ రుద్రాభిషేకానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు కాకతీయుల కాలం నాటి ఇలాంటి శివాలయాల ఆలయాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వం ముందుంటుందని ఆయన అన్నారు ఆలయానికి కావలసిన అభివృద్ధి పనులను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు ముందుగా మంత్రి పూర్ణం ప్రభాకర్ కి స్థానిక నాయకులు దేవాలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి డిపిఓ వేదవతి ఆర్ డి వో చంద్రకళ గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మండల పార్టీ నాయకులు లింగారావు మాజీ ఎంపీపీ అనసూర్య కనకరాములు స్థానిక తాజా మాజీ సర్పంచ్ చిట్టి మాధురి సీనియర్ నాయకులు పంబాల సురేందర్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు ప్రతివారం వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల పాఠశాలలు, కేజీబీవీ లు తనిఖీలు చేయాలి -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- మండలాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ పాఠశాలల ఆర్ సి ఓ ల తో కలెక్టర్ సమీక్ష.
- వసతి గృహాలు గురుకులాలలో అవసరమైన మరమ్మత్తుల కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలి.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలోని కస్తూరిబా పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలాలు , మాడల్ పాఠశాలలలో మండల ప్రత్యేక అధికారులు,ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు, ఆర్ సి ఓ లు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఆయా శాఖల అధికారులు ,గురుకులాల , కేజీబీబీల ప్రత్యేక అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల పరిధి సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలను కేజీబీవీపీలను మోడల్ పాఠశాలలను ప్రతి వారం తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ,కళాశాలలో ,విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు . వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తనిఖీ సమయంలో ఆయా సంస్థల్లోని వంట గదులు, స్టోర్ రూమ్లను డైనింగ్ హాల్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు . తరగతి గదులు విద్యార్థుల గదులను కిటికీలు డోర్లు అవసరమైన మరమ్మతులకు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అవసరమైన అద్దె భవనం యజమానులతో మాట్లాడి వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు అవసరమైన కాంపౌండ్ వాల్ , సోలార్ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ కు సంబంధించిన నివేదికలు అందించాలన్నారు వసతి గృహాలకు విద్యార్థులకు సరిపడా మంచినీటి కనెక్షన్లు ఇప్పించాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు అందించే విషయంలో అలసత్వం వహించద్దు అన్నారు. మిషన్ భగీరథ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో కస్తూర్బా పాఠశాలల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా తెలుసుకోవాలన్నారు. వసతి గృహాల సందర్శన సమయంలో స్టోర్ రూమ్లను పరిశీలించి నాసిరకం వస్తువులను వెంటనే వెనక్కి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. బియ్యంలో తెల్ల పురుగులు లాంటివి వస్తే వెంటనే స్టాకు వెనక్కు పంపాలన్నారు. ఎక్స్పైరీ డేట్ అయిన వస్తువులను వెంటనే స్టాక్ నుండి తీసివేయించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తయారు చేసేలా వంట ఏజెన్సీ సిబ్బంది , విద్యార్థుల సంఖ్యకు సరిపడా



నియమించుకోవాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులు ఆదేశించారు. వసతి గృహంలో ఉన్న ప్రతి చిన్న సమస్యలు సైతం గుర్తించి వాటి మరమ్మత్తులకు పూర్తిస్థాయి నివేదికను అందజేయాలన్నారు. ప్రైవేటు అద్దె భవనాల్లో ఉన్న సంస్థల లో అవసరమైన మనమత్తులను ఆయా భవనాల యజమానులతో మాట్లాడి వెంటనే మనమతులు చేపట్టాలన్నారు. ఎక్కడైనా అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , జడ్పీసీఈఓ జానకి రెడ్డి , జిల్లాలోని వివిధ మండలాల ప్రత్యేక అధికారులు బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాలల ప్రత్యేక అధికారులు , ఆర్సిఓలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



మేజర్ న్యూస్,నంగునూర్: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు సిల్వేరి కృష్ణ తల్లి పెద్దలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు శుక్రవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తల్లి గారి మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు గోనెపల్లి యాదగిరి భార్య మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కీ,,శే,, జగ్గని రామచంద్రం కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బెదురు తిరుపతి, మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, నాయకులు తిప్పని నాగేందర్ తో పాటు పలువురు ఉన్నారు.

# దీక్షా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ బిఆర్ఎస్ నాయకులు




నారాయణఖేడ్ మేజర్ న్యూస్: చరిత్రను మలుపుతిప్పిన దీక్ష తల్లి తెలంగాణ సంకెళ్లను తెంచిన సత్యాగ్రహం. స్వరాష్ట్ర సమరంలో సముజ్వాల సన్నివేశం స్వాతంత్ర్య పోరాటాన్నిమించిన సమున్నత సందర్భం యావత్ జాతి ఏకమై ఉద్యమ కడలి ఉవ్వెత్తున ఎగసిన దృశ్యం అటువంటి మహెూన్నత దృశ్యానికి కర్యాసాధకుడు తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేడు పార్టీ అధిష్టానం పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు వారిలో కంగ్టి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే గంగారాం ముదిరాజ్ ఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నమ్లిమెట్ గ్రామ తాజామాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి ఖేడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రార్ గ్రామ తాజామాజీ సర్పంచ్ ప్రభాకర్ మాజీ పిఎసిఎస్ ఛైర్మెన్ జలెందర్ వీరోజుపల్లి పార్టీ నాయకులు అమర్ సేట్ ముసాపేట్ గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అడివయ్య,మార్డి గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్న రెడ్డి ఖేడ్ మున్సిపల్ 4వ వార్డ్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ నాయకులు జ్ఞానేశ్వర్, రవీందర్,చంద్రకాంత్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు పండగ




## 2 రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి : సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి

కొండాపూర్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వంలోని రైతులకు పండుగ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతుల పండుగ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గొల్లపల్లిలో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనసుగా ఇస్తుందన్నారు రైతు భరోసా కింద ఎకరానికి 7, 500 పెట్టుబడి సహాయాన్ని త్వరలో ఇస్తుందన్నారు రైతుల పండుగ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న అన్నారు అందులో భాగంగానే గొల్లపల్లి సొసైటీ కేంద్రం వద్ద రైతుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రైతులు పాల్గొన్నారు.

# బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు

మద్దూరు/మేజర్ న్యూస్ : ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాల్లో నిత్యం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేవైఎం రాష్ట్ర కమిటీ తలపెట్టిన తెలుగు సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీజేవైఎం నాయకులను శుక్రవార%శీ% ముందస్తుగా అరెస్టు చేసి మద్దూర్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నిత్యం విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలుగు సంక్షేమ భవనం ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీజేవైఎం రాష్ట్ర నాయకులు సోగాల మనోజ్ కుమార్, మండల నాయకులు బాలకృష్ణ, సందీప్, సతీష్ లను ఏఎస్ఐ విజయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా అక్బర్ పేట భూంపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఐపిఎస్



దుబ్బాక (ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: నియోజక వర్గ పరిధిలోని అక్బర్ పేట భుంపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం రోజున పరిశీలించిన కమీషనర్ బి. అనూరాధ ఐపిఎస్. ఈ సందర్భంగాపోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను.సీజ్ చేసిన వాహనాలను రిసెప్షన్ ఏరియాను పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్ట్ 2 మ్యాప్ ను పోలీస్ స్టేషన్లో ఉండే మాల్ రూమును పరిశీలించారు. పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్ ను పరిశీలించి బాగుందని సిబ్బందినిఅభినందించారు.రెస్ట్ రూమ్లను రికార్డ్ రూం ను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకునిసంబంధితయజమానులకుఅప్పగించినందుకు ఎస్ఐని సిబ్బందిని అభినందించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగామాట్లాడిసాధ్యమైనంత త్వరగా వారిసమస్యలుపరిష్కరించాలన్నారు.డయల్ 100 కాల్ కు వెంటనే రెస్పాండ్ కావాలన్నారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి.విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలనివారణ రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లతో అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలనిసూచించారు.విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. ఇసుక జూదం పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి.ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని ఎస్ఐకి సూచించారు.సిబ్బందితో పోలీస్ కమిషనర్ అనురాధ మాట్లాడుతూ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని తెలిపారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు. వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ లో సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని అన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలు ఎవ్వరు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచనలు ఇచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి పాఠశాలలలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు. గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని తెలిపారు. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్నికాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించ్చాన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు.పాఠశాలలు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులుప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో డాటా ను ఏ రోజు కా రోజు అప్డేట్ చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా డిస్పోజల్ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగానిర్మూలించాలని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్ సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కోర్టు లైజనింగ్ ఇన్స్పెక్టర్ కమలాకర్ భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ సీసీ నితిన్ రెడ్డి భూంపల్లి హెడ్ కానిస్టేబుళ్లు నాగేశ్వరరావు బాబు రవీందర్ వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో బిజెపి నాయకుల నిర్బంధం



జిన్నారం మేజర్ న్యూస్:బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న మండల బిజెపి నాయకులు, కార్యకర్తలను జిన్నారం పోలీసులు అరెస్టు చేశారు.శుక్రవారం నగరంలోని మాసబ్ ట్యాంక్ వద్ద తలపెట్టిన గురుకులా విద్యార్థులపై జరుగుతున్న ఇబ్బందులపై మహాధర్నా కార్యక్రమానికి బిజెపి జిన్నారం మండల శాఖ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న నాయకులను కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ లో నిర్బంధించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న తమను అరెస్టు చేయడం సరైన చర్య కాదని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, సుధాకర్, అశోక్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని పాత మున్సిపల్ వెనుక భాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శుక్రవారం పరిశీలించారు,

ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కానీ మురికి కాలువలు సిసి రోడ్లు అన్ని వార్డులలో ప్రజలకు మౌలిక వసతులతో పాటు కాలినికి సంబంధించిన సమస్యలను నేరుగా ప్రజల వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు, అలాగే ప్రతి వార్డులో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి వస్తే అక్కడే అడిగి సమస్యలను పరిష్కరిస్తామని గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతోనే తూప్రాన్ పట్టణాన్ని అన్ని వార్డులలో సుందరీకరణ చేస్తున్నామని అలాగే వెజిటేబుల్ మార్కెట్ లో సమస్యలను పరిష్కరించామని రోడ్లపై చిరు యాపారులు పెట్టిన దుకాణాలను మార్కెట్లోకి తరలిస్తున్నామని రోడ్లపై పెట్టడం వల్ల చిరు వ్యాపారులకు వాహనదారులకు ఇబ్బందుల గురవుతున్నారు కాబట్టి వాళ్ల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు, 16వ వార్డులో సమస్యలను గత ప్రభుత్వంలో కానీ సమస్యలను చేసి చూపించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రవీందర్ గుప్తా, కాంట్రాక్టర్లు కాలనీవాసులు పాల్గొన్నారు,

# ఇష్టాను రీతిన అధికారుల విధులకు హాజరు

### - విధులకు హాజరుకాకుండానే రిజిస్టర్లో సంతకాలు - ఆఫీసు వద్ద పడిగపులు కాస్తున్న సందర్శకులు

### - మూడు సంవత్సరాలుగా మూమెంట్ రిజిస్టర్ నమోదు చేయని అధికారులు

మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూర్ మండల పరిషత్ కార్యాలయ అధికారులు తమ ఇష్టానురితిన వ్యవహరిస్తూ తమకు ఇష్టం వచ్చిన సమయంలో కార్యాలయానికి హాజరవుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిరంతరం మండల ప్రజలకు అందుబాటులో ఉండే మండల పరిషత్ కార్యాలయ అధికారులు విధులకు హాజరుకాకుండానే హాజరైనట్టు రిజిస్టర్లో సంతకాలు చేస్తూ ఉన్నతాధికారులను ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ప్రజలకు సేవలు అందించకుండా తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల ఎంపీ ఓ విధులు నిర్వర్తించకుండా మండల పరిషత్ కార్యాలయానికి రాకున్నా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని సాకులు చెబుతూ విధులకు ఎగనామం పెడుతున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసే మండల స్థాయి అధికారులు మండల కేంద్రానికి వచ్చి మూమెంట్ రిజిస్టార్ లో ఆ అధికారి ఏ గ్రామానికి వెళ్ళనాడు అనే సమాచారాన్ని మూమెంట్ రిజిస్టార్ లో నమోదు చేయాల్సి ఉంటుంది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో మూడు సంవత్సరాలుగా మూమెంట్ రిజిస్టర్ ఓపెన్ చేయకుండా ఎలాంటి సమాచారం నమోదు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అంతేకాకుండా మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీఓ మండలంలోని గ్రామ పచాయతీల పనితీరు పర్యవేక్షించాల్సిన ఎంపీఓ పై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు ఎగనామం పెడుతూ హాజరుకాకుండానే




రెండు మూడు రోజులకు ఒకసారి విధులకు హాజరవుతూ ఒక్కసారిగా రిజిస్టార్లో సంతకాలు చేస్తున్నాడు. ఉదయం సమయానికి కార్యాలయానికి రావాల్సిన ఎంపీడీవో గ్రామాల పర్యటన పేరుతో మధ్యాహ్నం సమయంలో కార్యాలయానికి రావడంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలపై కార్యాలయానికి వచ్చి పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఎదురుచూసి అధికారులు సమయానికి రాకపోవడంతో పనులు పూర్తి చేసుకోలేక కార్యాలయం చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న అధికారుల తీరుపై ఉన్నతాధికారుల స్పందించి వెంటనే చర్యలు తీసుకొని మండల ప్రజలకు సేవలు అందించే విధంగా చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీకి చెందిన జావీద్ కుటుంబ సభ్యులకు రజాక్ మనుమడు ఇటీవల ఆక్సిడెంట్ జరిగి చికిత్స పొంది నెల రోజులకు మృతి చెందిన విషయం తెలుసుకొని శుక్రవారం వారి స్వగ్రాహానికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం కల్పించి అండాగా ఉంటామని తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి యువ నాయకులు బి.రాజు మజారోద్దీన్ గౌస్ చిస్తీ పవన్ షకీల్ సోను ఖలీల్ ఫయాజ్ మజర్ మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు భాధ్యత నాది,డాక్టర్ చదివే బాధ్యత మీది : మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట:మేజర్ న్యూస్: సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ రోజు శుక్రవారం మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్బంగా విద్యాశాఖ జిల్లా అధికారి,మండలాధికారులు,ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్లను,చిన్నారులు చేసిన ప్రయోగాత్మకమైన పరికరాలను పరిశీలించారు హరీష్ రావు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులు సమాజాన్ని మార్చే సామాజిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.చదువుకు పేదరికం అడ్డు కాకూడదని నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు వైద్య విద్యకు ఆర్థిక సహాయాన్ని తాను అందిస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చిన విద్యార్థులకు ఫీజు తానే చెల్లిస్తానని చెప్పారు.ఫీజు తన బాధ్యతగా డాక్టర్ అయ్యేది మీ బాధ్యత అంటూ విద్యార్థులను ఉత్సాహపర్చారు. బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థులకు ట్యాబ్ గిఫ్ట్ ఇచ్చానని గత 5 సంవత్సరాల స్ఫూర్తితో పదవ తరగతిలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలన్నారు.అన్నింటిలో సిద్దిపేట ఆదర్శంగా నిలిచిందని సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రంలో 1733 ప్రదర్శనలు చేసిన జిల్లాగా సిద్దిపేట నెంబర్ వన్ గా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.తనకు చాలా సంతోషంగా ఉందని సైన్స్ ఫెయిర్ లో విద్యార్థుల ప్రదర్శన ఎంతో ఆనందాన్ని,ఆశ్చర్యాన్ని కలిగించాయన్నారు.తనకు ఒక్కొక్కరిలో ఒక్కో సైంటిస్ట్ కనపడ్డారని చాలా వరకు వ్యవసాయ ఆధారిత ప్రదర్శనలు చేయడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు.రాత్రి పూట పొలం వద్ద కరెంట్ పోతే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లే ప్రదర్శన చాలా బాగుందన్నారు.వరదలు వస్తే అలెర్ట్ చేసే అలారం,సోలార్ విద్యుత్ వినియోగంపై మంచి ప్రదర్శన చేశారని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రయివేట్ స్కూల్స్ తో పోటీ పడుతున్నారని తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.తనకు అందించిన హెర్బల్ టీ చాలా గుందన్నారు హరీష్ రావు. విద్యార్థులు ఇంగ్లిష్ లో మాట్లాడటం చాలా సంతోషం కలిగించిందని సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు పొందే వారు అన్ని నైపుణ్యాలు ఉన్నప్పటికి వారి ప్రదర్శన లోపంతో మంచి ఉద్యోగాలు పొందలేక పోతున్నారని వారి తెలివితేటలను నిరూపించుకునే విషయంలో వారు ఇంకా పరిణతి సాధించాలని సూచించారు. అలాంటి వారికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగ పడుతాయని విద్యార్థులు నేటి రోజుల్లో సోషల్ మీడియా,ఫోన్ లు,డ్రగ్స్ వంటి వాటికీ బానిస అవుతున్నారని అలాంటి వాటికీ దూరం ఉండి మీ మీ చదువు పై దృష్టి పెట్టాలని కోరారు.వంద రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ఉన్నాయని ఇప్పటి నుండే టీవీలు,ఫంక్షన్స్ లు, ఫోన్ లు బంద్ చేయాలని 10/10 సాదించిన విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని అన్నారు.వైద్య విద్యలో ఎక్కువగా ఆడపిల్లలు ఆసక్తి చూపుతున్నారని పోలీస్ ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ లు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ తెచ్చాడని అటువంటిది నేడు ఆడపిల్లలు అబ్బాయిలతో పోటీపడి అన్ని రంగాల్లో ముందుంటున్నారని అబ్బాయిలు వెనుకంజలో ఉన్నారని ఆశ్చర్యం వ్యక్తం చేస్తూనే అందరూ అన్ని రంగాల్లో రాణించాలని కోరుకున్నారు.

## నవగ్రహాల ప్రతిష్టాపనకు సిజిఆర్ 30,000 వేల రూపాయలు విరాళం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో ప్రతిష్టాపనకు సంబంధించి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విరాళాన్ని అందించారు. శుక్రవారం గ్రామంలోని శివాలయంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నవగ్రహాల ప్రతిష్టాపనకు 30,000 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు గోవర్ధన్ రెడ్డి స్వయంగా అందజేశారు. గ్రామంలో నెలకొల్పిన ఆలయాలతో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుందని సంతోషం వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ జనార్ధన్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజేష్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్, గణేష్, రామకృష్ణ గౌడ్, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప దీక్షకు కుల సంఘాలు భారీగా తరలి రావాలి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో కుల సంఘాలు కీలకపాత్ర పోషించాలని కుల సంఘాల జేఏసీ ప్రతినిధి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లిగారి యాదగిరి, మాల మహా నాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత అస్తిత్వం ఉనికి కోసం అన్ని కుల సంఘాలు ఏకమై చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఉద్యమంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. 30న నేడు చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగే ప్రజా సంకల్ప దీక్షకు నాలుగు మండలాల కుల సంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు తడక లింగమూర్తి, గౌడ సంఘం నాయకులు అంబటి అంజయ్య గౌడ్,కురుమ సంఘం నాయకులు జంగిలి యాదగిరి, రెడ్డి సంఘం నాయకులు మిట్టపల్లి నర్సిరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాకాల ఇసాక్, సనవాల ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి బండి శ్రీనివాస్, రైతు సంఘాల సమన్వయ కర్త కత్తుల భాస్కర్ రెడ్డి, జేఏసీ మండల నాయకులు పోతుగంటి ప్రసాద్, మద్దూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతున్న సీఎం ట్రోఫీ

## యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతున్న సీఎం ట్రోఫీ



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక జయశంకర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ లో భాగంగా శుక్రవారం నాలుగు మ్యాచ్లలో 8 జట్లు తలపడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కౌన్సిలర్ సాకి ఆనంద్ మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్ యువతలో ఎంతో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు.అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన మ్యాచ్ లో మొదటి మ్యాచ్ పుల్లూరు %ూ% ఎల్లాయపల్లి జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన పుల్లూరు 10 ఓవర్లలో 48/9 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన ఎల్లాయపల్లి 49/5. 8.2 ఓవర్లలలోనే లక్ష్యాన్ని ఛేదించి ఎల్లాయపల్లి 5 వికెట్ల తేడాతో గెలిచింది.ఇందులో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ నవీన్ రెడ్డిని ఎంపిక చేశారు.రెండవ మ్యాచ్ ముంద్రాయి %ూ% రాజ్ గోపాల్ పేట్ జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన ముంద్రాయి 10 ఓవర్లలో 61/8 పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్ చేసిన రాజ్ గోపాల్ పేట్ జట్టు 6.5 ఓవర్లలోనే 62/6 లక్ష్యాన్ని ఛేదించి రాజ్ గోపాల్ పేట్ 4 వికెట్ల తేడాతో గెలిచింది.ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అక్షయ్ ను వరించింది.మూడవ మ్యాచ్:ఎస్ ఎన్ ఆర్ కింగ్స్ %ూ% ఫ్రెండ్స్ ఐకాన్ జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన ఎస్ ఎన్ ఆర్ కింగ్స్ 10 ఓవర్లలో 78/5. పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ ఐకాన్ 6.1 ఓవర్లలోనే 29 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యి ఓటమి చవి చూడగా ఎస్ ఎన్ ఆర్ కింగ్స్ 49 పరుగుల తేడాతో గెలిచింది ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తేజ కు ఇచ్చారు.నాలుగవ మ్యాచ్.మోహినీ పుర-11 %ూ% యువసేన టీం జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన మోహినీ పుర-11 జట్టు 10 ఓవర్లలో 73/5 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన యువసేన టీం 8.1 ఓవర్లలోనే 74/2 పరుగులు చేసి లక్ష్యాన్ని చేదించి యువసేన టీం 8 వికెట్ల తేడాతో గెలిచింది.ఇందులో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ వినోద్ సొంతం చేసుకున్నారు.అనంతరం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విజేతలకు బహుమతులు అందించారు సాకి ఆనంద్.ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి,నాగేంద్ర బాబు,శివ, నరేష్,నగేష్ పాల్గొన్నారు.

# నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సీఐ ఎల్. శ్రీను




చేర్యాల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఆకునూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సీఐ ఎల్. శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందంతల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని ఇష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి తలదించుకొని చదువు తలెత్తుకొని బతుకు.అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు.విద్యార్థి దిశ చాలా కీలకం సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందిసైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి.చేర్యాల సిఐ శ్రీను, ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు కానీ షీ టీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఐలయ్య, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

